## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిడ్డకు జన్మనిచ్చిన తల్లి



**శెనార్తి మీడియా, శంకరపట్నం**

మండల పరిధిలోని మెట్‌పల్లి గ్రామానికి చెందిన తోట మౌనిక అనే మహిళ కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. బిడ్డ ఆరోగ్యంగా ఉందని, 2.9 కిలోల బరువు గల ఆడ శిశువుకు మౌనిక జన్మనిచ్చింది. ఈ ఆపరేషన్ లో మహేశ్వరి, డాక్టర్ శ్వేత, డాక్టర్ మనోచిత్ర, సి హెచ్ ఓ భాస్కర్ , హెల్త్ సూపెర్వైసర్ సరోజన , రజిత ,స్టాఫ్ నర్స్ స్వప్న, ఏఎన్ఎం సులోచన, ఆశ వర్కర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ యూనియన్ అధ్యక్షునిగా మురళి



**శెనార్తి మీడియా, శంకరపట్నం**

మండల కేంద్రంలో మండలంలోని మీసేవ ఆపరేటర్ల ఆధ్వర్యంలో తెలంగాణ మీసేవ ఫెడరేషన్ తరపున మండల అధ్యక్షునిగా జూనువాల మురళిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా దుర్గం కిషన్, దాసరి గణేష్ ప్రధాన కార్యదర్శిగా బొంగొని అభిలాష్ గౌడ్, కార్యదర్శిగా క్రాంతి కుమార్, కోశాధికారి పిట్టల రాకేష్ సోషల్ మీడియా ఇంచార్జ్ ఎన్ రెడ్డి శ్రీనివాస్, టెక్నికల్ కోఆర్డినేటర్ పిన్ రెడ్డి సంపత్ రెడ్డి కార్యవర్గ సభ్యులు గొట్టే శ్యామ్ ను ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న కమిషన్ పెరుగుదల పట్ల యూనియన్ తరపున పోరాడుతామని అతి తక్కువ కమిషన్ మాత్రమే గత పది సంవత్సరాల నుండి ఉండడం వలన జీవనోపాధిలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని సంఘం తరపున మా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఈ సమావేశంలో తెలిపారు.

## ఆయమ్మ కుటుంబానికి సహాయం



**శెనార్తి మీడియా, చిగురుమామి**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన అంగన్వాడి ఫస్ట్ సెంటర్ ఆయమ్మ మీనుగుల ప్రమీల(61) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం 10వేల రూపాయలను అందజేసినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత తెలిపారు.ఈ సందర్భంగా ప్రమీల మృతికి గల కారెణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని ఓదార్చారు.అనంతరం చిగురుమామిడి అంగన్వాడీ టీచర్లు,ఆయాల తరఫున 50కేజీల బియ్యాన్ని ఆయమ్మ కుటుంబ సభ్యులకు అందజేసినట్లు పేర్కొన్నారు.ఆయమ్మ ప్రమీల మృతి చాలా బాధాకరమని,గత 25సంవత్సరాలుగా అంగన్వాడి సెంటర్ లో ఆయమ్మగా తన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహించి ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, అనురాధ,సంపూర్ణ,ఇందిరా,పద్మ కనకవ్వలు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో భూ సమస్యలకు పరిష్కారం

- కలెక్టర్ పమేలా సత్పతీ

**శెనార్తి మీడియా, శంకరపట్నం**



ధరణిలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించి, భూభారతి చట్టంతో రైతులకు భూ సమస్యల నుంచి శాశ్వత పరిష్కారం అందించనున్నట్లు కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం కేశవపట్నం శివారులోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాలులో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా హుజూరాబాద్ ఆర్డీఓ భూభారతి చట్టంలోని నిబంధనలు, మార్గదర్శకాలను రైతులకు వివరించారు. భూముల రికార్డుల నిర్వహణ, సమస్యల పరిష్కార పద్ధతులపై స్పష్టతనిచ్చారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 1971లో అమలైన ఆర్.ఓ.ఆర్ చట్టం ఆధారంగా వందేళ్ల చరిత్ర గల భూ రికార్డులు ఉండేవి. ధరణి అమలులోకి వచ్చిన తర్వాత రాత్రికిరాత్రే కంప్యూటరైజేషన్ చేపట్టడంతో అనేక రికార్డులు మాయమయ్యాయని తెలిపారు. ఫలితంగా రైతులు భూమిపై హక్కులు నిరూపించుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. “ధరణి విధానంలో తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలో పరిష్కారమయ్యే అంశాలు ఇప్పుడు కలెక్టర్ స్థాయికి చేరాయన్నారు. దీంతో జిల్లా కలెక్టర్ పోర్టల్ లోనే 11 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఇక భూభారతి చట్టం ద్వారా సమస్యలు తక్కువ సమయంలో పరిష్కారమవుతాయని చెప్పారు గతంలో వీఆర్వో వ్యవస్థ ఉండడంతో గ్రామస్థాయిలోనే భూ సమస్యలు పరిష్కారమవుతుండేవని అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తెలిపారు. కానీ ధరణి వల్ల రైతులు కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. భూభారతిలో నిబంధనలు స్పష్టంగా ఉండటంతో రైతులకు మేలు చేస్తాయని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, ఆర్ఐ బాలకిషన్, ప్రత్యూష, ఏవో వెంకటేష్ తదితర అధికారులు పాల్గొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పహల్గం ఘటన కేంద్ర నిఘా వైఫల్యమే



**శెనార్తి మీడియా, శంకరపట్నం**

జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ను రద్దు చేసిన తర్వాత కేంద్రం నిఘా వ్యవస్థను బలోపేతం చేయకపోవడం తోనే ఉగ్రవాదులు పర్యాటకులపై దాడికి తెగబడ్డారని సిపిఐ జిల్లా కార్య దర్శి మర్రి వెంకటస్వామి విమర్శించారు. శంకరపట్నం మండలం కేశవపట్నంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతోందని ఆరోపించారు.దేశ ప్రజలకు రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని సిపిఐ తీవ్రంగా ఖండించిందన్నారు. వచ్చే నెలలో శంకరపట్నం మండల మహాసభలు, త్వరలో జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహాసభల తేదీ త్వరలో ఖరారవుతుందనీ, సెప్టెంబరులో చండీగఢ్‌లో జాతీయ స్థాయి మహాసభలు ఉంటాయని తెలిపారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అధిక తూకాలు వేస్తున్న నిర్వాహకులు, సహకార సంఘాల అధికారులపై కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య, కన్నం సదానంద, ఎండి కాజా పాషా, బొజ్జ సదానందం, గోదారి లక్ష్మణ్, ఎండి సాదిక్, ఎండి యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ ఘటనను ఖండించిన న్యాయవాదులు

- అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత



**శెనార్తి మీడియా, కరీంనగర్**

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో 28 మంది పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద నరమేధాన్ని కరీంనగర్ బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిర్వహించిన సమావేశంలో, ఈ దారుణ ఘటనపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.శోకసంద్రంలో మునిగిన బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కందుల అరుణ్ కుమార్, సెక్రటరీ శ్రీధర్ రావు, ఖజానా కార్యదర్శి సంపత్, లైబ్రరీ సెక్రటరీ తుమ్మ ప్రభాకర్, సీనియర్ న్యాయవాదులు కొరివి వేణుగోపాల్, బాస సత్యనారాయణ, పాక సజన్ కుమార్ ఉన్నారు.

## పిడుగుపాటుకు ఒకరి మృతి మరొకరికి గాయాలు

**శెనార్తి మీడియా, బెజ్జంకి**



మండల కేంద్రం బెజ్జంకి లో గురువారం సాయంత్రం పిడుగు పడింది. బెజ్జంకిలోని ఎడ్ల బండి చౌరస్తా సమీపంలోని ఓ చింత చెట్టు దగ్గర ఉన్న టేకు రంగవ్వ (68) సమీప ప్రాంతంలో పిడుగు పడగా అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త శంకరయ్య, నలుగురు కుమారులు, ఇరువురు కూతుర్లు ఉన్నారు. అదే ప్రాంతంలో ఉన్న మరో యువకుడు టేకు హరీష్ (13) స్పృహ తప్పిపోగా చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

# క్వారీ మాఫియా అరాచకాలతో గుండేడు ధ్వంసం

- ప్రశ్నించినందుకే ఎమ్మెల్యే
- కౌశిక్ రెడ్డిపై అక్రమ కేసు
బీఆర్ఎస్ నాయకులు

**శెనార్తి మీడియా, హుజూరాబాద్:**



హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గుండేడు గ్రామం క్వారీ మాఫియా విధ్వంసానికి బలై పోతున్నదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. హుజూరాబాద్ లో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. క్వారీ యాజమాని మనోజ్ రెడ్డి చేస్తున్న విధ్వంసంపై గుండేగు గ్రామస్తులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆశ్రయించారని తెలిపారు. గ్రామ ప్రజల న్యాయ పూర్వక పోరాటానికి మద్దతుగా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిలిచారని చెప్పారు. సమస్యను అడిగి తెలుసుకున్న వెంటనే అధికా రులతో మాట్లాడారని వివరించారు. మనోజ్ రెడ్డిని ఎమ్మెల్యే ఫోన్‌లో నిలదీశారని తెలిపారు.

**దేవాలయ నిధుల మోసమా?**

గ్రామ దేవాలయాలకు రూ.25 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చిన మనోజ్ రెడ్డి కేవలం రూ.15 లక్షల వరకు మాత్రమే చెల్లించాడని, మిగిలిన మొత్తాన్ని మింగేశాడని గ్రామస్తులు ఆరోపిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మనోజ్ రెడ్డి అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. ఎమ్మెల్యే కేసు రాజకీయ కుట్ర ప్రజల పక్షాన నిలిచి, అక్రమాలను నిలదీసినందుకే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై కొందరు విమర్శలు చేస్తున్నారని, తప్పుడు కేసులతో బద్నాం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థులు కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తూ కౌశిక్ రెడ్డిని ఇబ్బందుకు గురిచేయాలని చూస్తున్నారని ఆరోపించారు.

**ప్రజల మనస్సు గెలుచుకున్న యువనేత:**

వంశపారంపర్య రాజకీయాలు లేని కౌశిక్ రెడ్డి, ప్రజల మధ్య నుంచి వచ్చాడని తెలిపారు. సమస్య తెలుసుకున్న తక్షణమే స్పందించి అధికారులతో మాట్లాడే నాయకుడిగా ఆయన గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.

**హైకోర్టు స్టేతో న్యాయ వ్యవస్థపై నమ్మకం..**

కౌశిక్ రెడ్డిపై పెట్టిన తప్పుడు కేసులపై హైకోర్టు స్టే ఇచ్చిందని, న్యాయ వ్యవస్థపై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనంగా నిలిచిందని నాయకులు అభిప్రాయపడ్డారు.రజతోత్సవ సభకు సర్వం సిద్ధం బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నేతృత్వంలో పెద్ద సంఖ్యలో తరలి వెళ్లేందుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. వాల్ రైటింగులు, బైక్ ర్యాలీలు, భారీ జనసమీకరణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. నాయకులు బండ శ్రీనివాస్, తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు, గందె శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, పొల్నేని సత్యనారాయణ రావు, తక్కళ్లపెల్లి సత్యనారాయణ రావు, కొలిపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బస్సు అద్దం ధ్వంసం, ప్రయాణికుడిపై దాడి ఘటనపై కేసు

**శెనార్తి మీడియా, గన్నేరువరం**

కరీంనగర్ నుంచి చొక్కారావుపల్లికి వస్తున్న ఆర్టీసీ బస్సు అద్దం ధ్వంసం, ప్రయాణికుడిపై దాడి ఘటనపై గన్నేరువరం పోలీసులు కేసు నమోదు చేశారు. జంగపల్లి చెరువు వద్ద బోనాల పండుగ సందర్భంగా రోడ్డుపై వేడుకలు నిర్వహిస్తున్న ముదిరాజ్ కులానికి చెందిన యువకులు అడ్డగించారు. ఈ సందర్భంగా డ్రైవర్, కండక్టర్లు ప్రయాణానికి దారి ఇవ్వమని కోరగా వారిలో కొంతమంది వాగ్వాదానికి దిగారు. ఘటనలో ఓ ప్రయాణికుడిపై దాడికి పాల్పడటమే కాకుండా, బస్సు అద్దాన్ని కూడా పగలగొట్టినట్టు డ్రైవర్ మొండయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తాండ్ర నరేష్ తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో జాగ్రత్తలు తప్పనిసరి

**శెనార్తి మీడియా, గన్నేరువరం:** మండలంలోని చీమలకుంటపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై బుధవారం సమీక్షా సమావేశం జరిగింది. ఇందులో తహసీల్దార్, గ్రామ ప్రత్యేక అధికారి ఇప్ప నరేందర్ పాల్గొని పలు సూచనలు చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉపాధి పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కూలీలకు తాగు నీరు, చలువ పందిళ్లు వంటి సౌకర్యాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, కారొబార్ రాజారాం, సీఏ సరోజన, ఆశావర్కర్ మంగతో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# కలెక్టర్ మేడం.. మా గోడు పట్టించుకోండి

- రూ.20 వేల స్థలానికి రూ.1221 పరిహారమా?
- ఎన్‌ఎచ్ బాధితుల ఆవేదన

**శెనార్తి మీడియా, శంకరపట్నం**

జాతీయ రహదారి 563 విస్తరణ పేరిట తమ నివేశన స్థలాలు కోల్పోయిన నిర్వాసితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్ ఫమేల సత్పతికి ఎదురుగా "మాకు న్యాయం చేయండి" అంటూ వినతిపత్రాలు అందజేసారు.

**పలుకే స్థలాలకు 2013 ధరలు ఎందుకు..?**

సర్వే నం.552లో తమ ఓపెన్ ప్లాట్లు మార్కెట్లో చదరపు గజానికి రూ.20,000 పలికినప్పటికీ, అధికారులు మాత్రం కేవలం రూ.1221 చొప్పున పరిహారం చెల్లించారని, అది కూడా పాత 2013 విలువల ప్రకారమని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత కాలంగా ధరలు పెరిగినా... ఎవ్వరూ పట్టించుకోలేదు. మనం ఈ దేశ పౌరులం కదా, మరి మాకెందుకిలా..? అంటూ ప్రశ్నించారు.

**అన్యాయం ద్వంద్వ ప్రమాణాలతో సాగుతోంది..**

ఒకవైపు మిషన్ భగీరథ పైపులైన్ పేరుతో తమ వైపు భూమిని అధికంగా తీసుకోగా, తీరా పరిహారం మాత్రం గాలికొట్టేసినట్టుగా చెల్లించారని ఆరోపించారు. పిల్లల భవిష్యత్ కోసం, పెళ్లిళ్ల కోసం సంతకాలు పెట్టిన పొదుపు డబ్బుతో కొన్న స్థలాలను కనీస విలువకే కోల్పోవాల్సి వచ్చిందని వాపోయారు. ప్రస్తుతం ఆర్బిట్రేషన్‌లో ఉన్న తమ ఫైల్‌పై కలెక్టర్ స్పందించి వాస్తవ మార్కెట్ ధరల ప్రకారమే న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటివి వేళ్లమీద లెక్కబెట్టలేమ్... కానీ అధికారుల నిర్లక్ష్యం మాత్రం ఏ ఒక్కరికీ మర్చిపోలేం అంటూ బాధితులు పంటిపడిన గుండెలతో వెల్లబోసుకున్నారు.ఈ కార్యక్రమం లో వినతిపత్రం అందజేసిన బాధితులలో పలకల శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి మహేందర్ రెడ్డి, పొన్నపుల రాజయ్య, జనగాం బుచ్చయ్య, నా మని సంపత్, సిరిసేటి రాజయ్య, గోపు మాధవి, శ్రీనివాస్ రెడ్డి, కాటం వెంకట రమణారెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

